ప్రజల మాట ప్రగతి బాట

చెన్నూర్ నియోజకవర్గం


చెన్నూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


కోటపల్లి : పంగిడిసోమారం గ్రామంలో..


మందమర్రి : శ్రీపతి నగర్‌లో..


రామకృష్ణాపూర్ : భగత్ సింగ్‌నగర్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్న వైస్ చైర్మన్ విద్యాసాగర్‌రెడ్డి, కార్యకర్తలు


మందమర్రి : నార్లాపూర్‌లో ప్రచారంలో నృత్యాలు చేస్తున్న మహిళలు


మందమర్రి రూరల్ : ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బాల్క సుమన్ హయాంలోనే

# చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి

- కాంగ్రెస్, టీడీపీల హయాంలో చేయలేని అభివృద్ధి పనులు చేశారు
- గొర్రెల మేకల వృత్తి దారుల సంఘం అధ్యక్షుడు అశోక్ యాదవ్
- అన్ని మండలాల్లో బీఆర్ఎస్ ప్రచార జోరు

చెన్నూర్ రూరల్, నవంబర్ 4: చెన్నూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్, టీడీపీల హయాంలో ఏ మంత్రులు, ఎమ్మెల్యేలు చేయలేని అభివృద్ధిని 5 ఏండ్లలో ఎమ్మెల్యే బాల్క సుమన్ చేశారని తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల వృత్తి దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము అశోక్ యాదవ్ అన్నారు. చెన్నూర్ మండలంలోని సుద్దాల గ్రామంలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రంలో ఇప్పటివరకు ప్రవేశ పెట్టిన పథకాలు, చేసిన అభివృద్ధిపై తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అశోక్ యాదవ్ మాట్లాడుతూ.. చెన్నూర్ నియోజకవర్గాన్ని 70 ఏండ్లుగా ఎమ్మెల్యేలు, మంత్రులు పాలించారని, వారి హయాంలో చిన్న అభివృద్ధి కూడా జరుగలేదన్నారు. 40 ఏండ్ల నుంచి చెన్నూర్ అభివృద్ధికి కోటి రూపాయలు కూడా మంజూరు కాలేదని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ బాల్క సుమన్ సహకారంతో అభివృద్ధికి నిధుల వరద రూపంలో వచ్చాయని తెలిపారు. సుమారుగా చెన్నూర్ నియోజకవర్గాన్ని వందల కోట్ల నిధులను తీసుకువచ్చి చాలా అభివృద్ధి పనులను చేపట్టారని యువకులకు, మహిళలకు తెలిపారు. ఇటీవల ఒక్క సుద్దాల వాగుపై నూతనంగా నిర్మించిన బ్రిడ్జికి ప్రభుత్వం నుంచి రూ. 15 కోట్ల నిధులను మంజూరు చేయించి బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకువచ్చి పలు గ్రామాల ప్రజల కష్టాలను ప్రభుత్వ విప్ బాల్క సుమన్ తీర్చారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ కరెంట్ కష్టాలు తప్పవని, రైతులు అరిగోస పడతారని రైతులకు వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎన్నో తప్పుడు ప్రచారాలను చేస్తున్నారని, వారి మాటలు నమ్మవద్దన్నారు. ఈ నెల 30న బాల్క సుమన్ కారు గుర్తుకు ఓటు వేసి మళ్లీ సుమన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోలు అర్చన రవి, నాయకులు బట్టి మహేశ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


చెన్నూర్‌రూరల్ : ప్రచారం చేస్తున్న కొమ్ము అశోక్ యాదవ్

**చెన్నూర్‌లో..**

చెన్నూర్, నవంబర్ 4: ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి మరో సారి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని పలువురు బీఆర్ఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. చెన్నూర్ పట్టణంలోని 7వ వార్డుల్లోని కొత్త బస్టాండ్ ఏరియా, చర్చి రోడ్డు, అంబేద్కర్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, ఓడ్డెపల్లిల్లో శనివారం బీఆర్ఎస్ నాయకులు శనివారం ఎన్నికల ప్రచారం చేశారు. వార్డుల్లోని ఇంటింటికీ వెళ్లి సీఎం కేసీఆర్ ఇప్పటి వరకు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను పంపిణీ చేసి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కౌన్సిలర్లు జగన్నాథుల శ్రీను, తుమ్మ రమేశ్, రేవెల్లి మహేశ్, దోమకొండ అనిల్, వేల్పుల సుధాకర్, జోడు శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మానికరౌతు శంకర్, రుద్రబట్ల సంతోష్, ఖాజా ఖంరొద్దీన్, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్‌గిల్డా, మేడ సురేశ్‌రెడ్డి, పెండ్యాల లక్ష్మణ్, వేముల మహేందర్, కొండపర్తి వెంకటరాజం, ఎనగందుల ప్రశాంత్, జడల మల్లేశ్, నిమ్మల సంతోష్, నెన్నల భీమయ్య, తగరం సంపత్, నాయకపు వినయ్, తుంగపిండి రాజేశ్, లాపాక నారాయణ, జల్పుల రాజ్‌కుమార్, తగరం అశోక్, కల్లెం సాగర్, బూపాల లక్ష్మీనారాయణ, కొప్పుల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి యజ్ఞం కొనసాగించాలి..**

కోటపల్లి, నవంబర్ 4 : చెన్నూర్ నియోజకవర్గంలో అభివృద్ధి యజ్ఞం కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి బాల్క సుమన్‌ను అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని చెన్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైస ప్రబాకర్, సర్పంచ్ సిద్ధం తులసి, మండల నాయకులు గట్టాగౌడ్ పిలుపునిచ్చారు. కోటపల్లి మండలం పంగిడిసోమారం గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యేగా బాల్క సుమన్‌ను గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేశారు. విప్ బాల్క సుమన్ చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం చేసిన కృషిని వివరించడంతో పాటు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే పంగిడిసోమారం గ్రామానికి రోడ్డు, వాగు పైన బ్రిడ్జి నిర్మాణమైందని చెప్పారు. కేసీఆర్‌ను సీఎంగా చేసేందుకు, బాల్క సుమన్‌ను ఎమ్మెల్యే గా గెలిపించేందుకు కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు అరిగెల దామోదర్ గౌడ్, సిద్ధం రాజేశ్, పొన్నాల మల్లేశ్, దుర్గయ్య, తోటపల్లి రవి, సిద్ధం శేఖర్, భీమేశ్, నీలేశ్, పోచమల్లు, జంబి బాపు తదితరులు పాల్గొన్నారు.

**మందమర్రిలో..**

మందమర్రి, నవంబర్ 4: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డు ఊరు రామకృష్ణాపూర్, 24వ వార్డు ఎర్రగుంటపల్లి, ఊరు మందమర్రి, 16వ వార్డులోని పోచమ్మ ఆలయం ఏరియా, అంగడిబజార్, శ్రీపతినగర్, దీపక్‌నగర్, రామన్ కాలనీ, యాపల్ ఏరియాల్లో బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు ఇంటింటికీ వెళ్లి రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ నెల 7న సింగరేణి పాఠశాల ఆవరణలో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని కోరుతూ ప్రజలకు బొట్టుపెట్టి ఆహ్వానించారు. ఊరు రామకృష్ణాపూర్ గ్రామంలో మహిళలు బతుకమ్మలతో నృత్యాలు చేస్తూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, టీబీజీకేఎస్, మహిళా విభాగం, యువజన, విద్యార్థి సంఘాల నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా వారియర్స్ పాల్గొన్నారు.

**మందమర్రి మండలంలో..**

మందమర్రి రూరల్, నవంబర్ 4 : మందమర్రి మండలంలోని మామిడిగట్టులో బీఆర్ఎస్ నాయకులు గడప గడపకూ తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్‌ను వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వేల్పుల రవి, ఎంపీపీ మంగ శ్రీనివాస్ గౌడ్, కో ఆప్షన్ మెంబర్ నసీరొద్దీన్, సర్పంచ్ కోట రాజలింగు, అందుగుల పేట సర్పంచ్ తిరుపతి రెడ్డి, నాయకులు తదితరులున్నారు.

**రామకృష్ణాపూర్‌లో..**

రామకృష్ణాపూర్, నవంబర్ 4: క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 22 వార్డుల్లో వాడవాడలా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం జోరుగా సాగింది. 6, 20, 21వ వార్డుల్లో వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి, పార్వతి విజయ, బోయినపల్లి అనిల్‌రావు అధ్వర్యంలో భగత్‌సింగ్‌నగర్, సుభాష్‌నగర్ మార్కెట్ ఏరియాలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరిస్తూ డోర్ వేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో చెన్నూరు అసెంబ్లీ అభ్యర్థి బాల్క సుమన్, ముఖ్యమంత్రిగా కేసీఆర్ గెలిపించాలని ప్రచారం చేశారు. 3,4. 17, 18,19 వార్డుల్లో ప్రచారం చేశారు. పట్టణ ఇన్‌చార్జి గాండ్ల సమ్మయ్య, కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ యాకూబ్ అలీ, 13వ వార్డు కౌన్సిలర్ జాడి శ్రీనివాస్ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యురాలు రజియా, నాయకులు కలవల సతీశ్, సత్యం, కట్ల రమేశ్, కార్యకర్తలు, గాజుల చంద్రకిరణ్, గోనె రాజేందర్, పట్టణ సోషల్ మీడియా నాయకులు,వారియర్స్ పాల్గొన్నారు.


చెన్నూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


రామకృష్ణాపూర్ : ఓటు అడుగుతున్న బీఆర్ఎస్ నాయకులు